88 పరుగుల తేడాతో నెల్లూరు జట్టు విజయం

ప్రజాశక్తి - కడప

మదన్‌కుమార్

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శనివారం వైఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహించిన అండర్-23 మ్యాచ్‌లో కర్నూలుపై 88 పరుగుల తేడాతో నెల్లూరు జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగుకు దిగిన నెల్లూరు జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. అనంతరం 276 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగుకు దిగిన కర్నూలు జట్టు ఆడుతుండగా వర్షం ఆటంకంతో మ్యాచ్ కాసేపు నిలిచిపోయింది. దీంతో అంపైర్లు మ్యాచ్‌ను 46 ఓవర్లకు కుదించి విజయ లక్ష్యాన్ని 264 పరుగుల గా చేసి విజెడి పద్ధతి ప్రకారం నిర్ణయించారు. వర్షం ఆగిన తర్వాత బ్యాటింగుకు దిగిన కర్నూలు జట్టు 46 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసి ఓటమి చెందింది.

మోడీని గద్దె దించుదాం

- సిఎం తీరు గర్హనీయం
- ప్రచార భేరికి పోలీసులతో ఆటంకాలు
- సిపిఎం, సిపిఐ రాష్ట్ర నాయకుల విమర్శ
- సభకు అనుమతి లేదంటూ నాయకుల అరెస్టు, విడుదల

ప్రజలకు అభివాదం తెలియజేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశ వ్యాప్తంగా ధరలు పెంపు, కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తున్న మోడీని గద్దె దించుదామని సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, జి. ఓబులేసు అన్నారు. ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం-దేశాన్ని కాపాడుకుందాం పేరుతో ఈ నెల 14న ప్రారంభమైన సిపిఎం, సిపిఐ రాజకీయ ప్రచార భేరి ముగింపు సందర్భంగా శనివారం కడప ఐటిఐ సర్కిల్ వద్దకు బహిరంగ సభ నిర్వహించారు.ప్రచార బేరి బహిరంగ సభకు అనుమతి లేదంటూ తాలూకా పోలీసులు నాయకులను బలవంతంగా అరెస్టు చేశారు. నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. సిఐ, ఎస్ఐలు, పోలీసులు అధిక సంఖ్యలో ఐటిఐ వద్దకు చేసుకుని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్, మహబూబ్ తార, ఫారూఖ్, సిపిఐ నాయకులు సుబ్రమణ్యం, మైనుద్దీన్‌ను మరి కొంత మంది నాయకులను అరెస్టు చేశారు. రాష్ట్ర నాయకులను అరెస్టు చేసే ప్రయత్నం చేయగా అక్కడ ఉన్న జిల్లా, నగర నాయకత్వం అడ్డుకుంది. పోలీసుల వలయాన్ని ఛేదించి నాయకులు గాంధీ విగ్రం వద్ద నుంచి ప్రసం గించారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధా నాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రచార భేరి చేప ట్టామని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమా దంలో పడిందని హెచ్చరించారు. ఆదాని, అంబానీ లాంటి సంప న్నులకు దేశ సంపదను దోచిపెడుతున్నారని విమ ర్శించారు. రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి అత్యధిక ఎంపి స్థానాలు ప్రజలు ఇచ్చినా కేంద్రాన్ని నిలదీసే ప్రయత్నం చేయడం లేదన్నారు. ప్రశ్నించే గోంతులను పోలీసుల చేత అణిచి వేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించే అవకాశం వామ పక్షాలకు ఇవ్వడం లేదని విమర్శించారు. రాష్ట్రనికి ఇవ్వాల్సిన విభజన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని పేర్కొన్నారు. ప్రజలు బిజెపికి బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు జి.చంద్రశేఖర్, గాలి చంద్ర, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్, కమిటీ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, అన్వేష్, దస్తగిరిరెడ్డి, నగర నాయకులు చంద్రారెడ్డి, ఓబులేసు, జమిలా, రాజామణి, సిపిఐ నాయకులు నాగసుబ్బారెడ్డి, చంద్రశేఖర్, భాగ్యలక్ష్మి, వేణుగోపాల్, పలువురు నాయక ులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వి. ఉమామహేశ్వరరావు

పోలీసులు సభను అడ్డుకోవంతో రోడ్డుపై బైఠాయించిన నాయకులు

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఉద్యమాలపై అవలంబిస్తున్న తీరు మంచిది కాదని, ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఉమామహేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యద ర్శివర్గ సభ్యులు ఓబులేసు అన్నారు. శనివారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార భేరి నిర్వహిస్తున్నామని చెప్పారు. కడప నగరంలోని ఐటిఐ సర్కిల్ వద్ద సభను పోలీసులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రచార భేరి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో, జిల్లాలలో జరుగుతుంటే కడప జిల్లాలో మాత్రం అందుకు విడ్డూరంగా ముందస్తు అరెస్టులు చేయడం దారుణమన్నారు. ఇలానే చేస్తే ఎస్‌పిపై వ్యతిరేకంగా ఉద్యమాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఎస్పీగా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న అన్బురాజన్ జగన్మోహన్‌రెడ్డి మీద ఏదైనా ప్రేమ ఉంటే ఆయన దగ్గరికి వెళ్లి భజన చేసుకోమని, ప్రజా ఉద్యమాల మీద ఇలా ముందస్తు అరెస్టులు చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఒక ప్రభుత్వ ఉద్యోగి అచ్చెన్న మతి చెందితే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని నిత్యావసర వస్తువులు ధరలు పెరిగాయని గగ్గోలు పెట్టిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ కంటే ఎక్కువ స్థాయిలో ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, నగర కార్యదర్శులు రామ మోహన్, వెంకట శివ, జిల్లా నాయకులు మనోహర్, దస్తగిరి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వేణుగోపాల్, సావంత్ సుధాకర్, బాదుల్లా, ఓబులేసు, చంద్రారెడ్డి, చంద్రశేఖర్, గంగా సురేష్, దస్తగిరి పాల్గొన్నారు.

వంద శాతం ఫలితాలు సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి -కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

రాబోవు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణతను సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఇంటర్ స్థాయి విద్యా శాఖాధికారులను కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సభా భవన్‌లో ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గడానికి గల కారణాలపై, రానున్న సప్లిమెంటరీ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధనకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో తక్కువ శాతాన్ని చవి చూసిన జిల్లా మేలో నిర్వహించబోయే సప్లమెంటరీ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతను సాధించే దిశగాశవిద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. తాజాగా వెలువడిన ఇంటర్ పరీక్షల్లో 46 శాతంతో మొదటి సంవత్సరం విద్యార్థులు, 57 శాతంతో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులను సైతం విస్మయానికి గురి చేసిందన్నారు. ఈ నష్టాన్ని పూరించేందుకు అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యా పకులు, ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. మే 1 నుంచి పరీక్షల వరకు విద్యార్థులను తీర్చి దిద్దాలన్నారు. 40 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించిన సబ్జెక్టులకు సంబందించిన అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచు కుని సప్లమెంటరీ పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలోనే వైఎస్ఆర్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో డిఇఒ రాఘవ రెడ్డి, జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి ఎ. ప్రభాకర్ రెడ్డి, ఆర్ఐఒ, డివిఇఒ, కస్తూర్బా, గురుకుల, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

నాడునేడు పనులు నాణ్యతగా చేపట్టాలి : నాణ్యతను పాటిస్తూ మనబడి నాడు - నేడు పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో మనబడి నాడు నేడు - 2 పనుల పురోగతి పై ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ. 290 కోట్లతో జిల్లా వ్యాప్తంగా 1006 పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, జూనియర్ కాలేజీలలో నాడునేడు పనులు నిర్వహిస్తున్నారని చెప్పారు. తాను ఆకస్మికంగా పనులను తనిఖీ చేస్తానని పనుల్లో నాణ్యత లోపాలు వుంటే సంబంధిత అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. **'ఉపాధి'లో పురోగతి సాధించాలి : కడప :** ఉపాధి హామీ చట్టం అమలులో పురోగతిని సాధించి నిర్దేశిత లక్ష్యాలను అధిగమించాలని కలెక్టర్ వి. విజయ్‌రామరాజు అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుపై సహాయ పథక సంచాలకులు, అదనపు కార్యక్రమ అధికారులు, ఇంజి నీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం అమలులో జిల్లా ప్రథమ స్థానంలో వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. కూలీలు ఉదయం 6.00 గంటల నుండి 10.00 గంటల వరకు క్షేత్ర స్థాయిలో పనులకు హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. సమావేశంలో డ్వామా పథక సంచాలకుల యధుభూషణరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫాతిమా మెడికల్ కళాశాలలో ఉద్రిక్తత

వైద్యం వికటించి మహిళ మృతి
ఆస్పత్రిపై రాళ్లతో దాడి చేసిన మృతురాలి బంధువులు

ప్రజాశక్తి - కడప అర్బన్

మృతదేహంతో ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు

నగర శివారులోని ఫాతిమా మెడికల్ కళాశాలలో శనివారం వైద్యం వికటించి మహిళ మృతి చెందిన ఘటన శనివారం ఉద్రిక్తతకు దారితీసింది. వివరాలు.. నగరంలోని ఎఎస్ఆర్ నగర్‌కు చెందిన వెంకటమ్మ (57) రోజూ అద్దె పేషంట్‌గా వస్తూ ఉంటుంది.. చేతికి చిన్న గాయం కావడంతో శనివారం ఆస్పత్రికి వెళ్లింది. అక్కడ వైద్యులు ఆమెకు రెండు ఇంజక్షన్లు వేశారు. వేసిన పదినిమిషాలకే ఆమె మృతిచెందింది. విషయం తెలుసుకున్న మృతురాలి బంధువులు కళాశాల వద్దకు వెళ్లి మృతదేహంతో ఆందోళన చేపట్టారు. రాళ్లతో ఆస్పత్రి అద్దాలు పగులగొట్టారు. యాజమాన్యం వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేసే వరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించుకున్నారు. ఆస్పత్రి యాజమాన్యంతో వాదనకు దిగ్గారు. పరిస్థితి ఉద్రిక్తతంగా మారడంతో కడప తాలూకా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదీలా ఉండగా మృతురాలి మాదిరిగానే రోజూ దాదాపు రెండు వందల మంది వరకు అద్దె పేషంట్లు ఫాతిమా కళాశాలకు వస్తున్నట్లు సమాచారం.

అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలియజేస్తున్న అఖిలపక్ష నాయకులు

అమిత్‌షా వ్యాఖ్యలు దారుణం : అఖిలపక్షం

ప్రజాశక్తి - కడప

ముస్లిములకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని చేసిన కేంద్ర హోమ్‌శాఖా మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు దారుణమని, అఖిలపక్ష నాయకులు వాపోయారు. ఇందుకు నిరసిస్తూ శనివారం అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ వారు మాట్లాడుతూ దేశంలో ముస్లిములకు బిజెపి ప్రభుత్వంగా రిజర్వేషన్లు రద్దు చేస్తామని, వారి ఓట్లు తమకు అక్కర్లేదని తెలంగాణాలో జరిగిన బహిరంగ సభలో హోమ్‌మంత్రి అమిత్‌షా చెప్పడం లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమని వాపోయారు. అహంకారపూరిత వ్యాఖ్యలను అఖిలపక్షంగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తొలగించిన మైనారిటీల రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను ఎప్పుడో కల్పించారని తెలిపారు. ఇప్పుడు ప్రత్యేకంగా బిజెపి కల్పించేది ఏమీ లేదని అన్నారు. దేశంలో మనువాదాన్ని అమలు చేయడానికి ఆర్ ఎస్-ఎస్, బిజెపి కుట్ర మాత్రమే అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, ఎఐసిసి సభ్యులు బండి జకరయ్య, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, సిపిఐ నాయకులు గాలి చంద్ర, టిడిపి నాయకులు లక్ష్మిరెడ్డి, ఎస్‌డిపిఐ నాయకులు జాకీర్ మౌలానా, సావంత్ సుధాకర్, దళిత సంఘ నాయకులు బద్వేలు జకరయ్య, కైపు రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నుండి కదిరి ప్రసాద్ పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - కడప అర్బన్

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్‌పి కె.కె.ఎన్. అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో డిఎస్‌పిలు, సిఐలతో వీడియోకాన్ఫరెన్సు ద్వారా ఆయా స్టేషన్ల ఎస్ఐలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తీవ్రమైన నేరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేస్తూ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలపై నేరాలు, కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రొద్దుటూరు ఎఎస్‌పి ప్రేర్ణా కుమార్, ఎఆర్ అదనపు ఎస్‌పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, జిల్లాలోని డిఎస్‌పిలు, సిఐలు పాల్గొన్నారు.

రజనీకాంత్‌కు ధన్యవాదాలు : టిడిపి

కడప అర్బన్ : అల్ ఇండియా సూపర్ స్టార్, తలైవి రజనీకాంత్ ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా విశిష్ట అతిథిగా విచ్చేసి ఎన్టీఆర్ జీవిత చరిత్రను వివరించడం సంతోషంగా ఉందని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అక్బర్ అన్నారు. శనివారం పాత బస్టాండ్ లోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్‌తో రజనీకాంత్‌కు ఉన్న అనుబంధాన్ని గొప్పగా తెలియజేశారని పేర్కొన్నారు. తెలుగు ప్రజలకోసం నియంతగా ఉన్న ఢిల్లీని తన పోరాట పటిమతో గడ గడ లాడించిన ఎన్టీఆర్ చరిత్ర స్ఫూర్తి దాయకమని తెలిపారు. మంచి సామర్థ్యం ఉన్న నాయకుడని రజనీకాంత్ తెలుగు ప్రజలకు తెలుగులో అద్భుతంగా వివరించారని చెప్పారు. తెలుగు ప్రజల తరుపున కృతజ్ఞతధన్యవాదములు తెలిపారు.

ఎమ్మెల్సీని కలిసిన రాష్ట్ర టూరిజం డైరెక్టర్

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

వైసిపి నాయకులు, టూరిజం రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి శనివారం ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర డైరెక్టర్ పదవి రావడంతో ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆయన్ను అభినందించారు.

'అధ్యక్షుడి' రేసులో ఐదుగురు!

- డిసిసి పదవి కోసం పావులు కదుపుతున్న ఆశావహులు
- ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీ
- అంతా ఆయన చేతుల్లోనే

ప్రజాశక్తి - కడప

గుండ్లకుంట శ్రీరాములు
చీకటి చార్లెస్
బండి జకరయ్య
కోటపాటి లక్షుమయ్య
నజీర్ అహ్మద్

కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి(డిసిసి) కోసం ఆశావహులు ఎదురుచూస్తున్నారు. రెండున్నరేళ్లపాటు డిసిసి అధ్యక్షులుగా నీలి శ్రీనివాసరావు బాధ్యతలు నిర్వర్తించేవారు. అయితే ఇటీవల ఆయనకు 1988 డిఎస్‌సిలో టీచర్ ఉద్యోగం రావడంతో అధ్యక్షత పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఖాళీ అయిన ఆ స్థానం కోసం కాంగ్రెస్ పార్టీలో ఐదుగురు ఆశావహులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. డిసిసి పదవి కోసం ఎవరికి వారు లోలోపల పావులు కదుపుతున్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవులు గతంలో అగ్రవర్ణ కులాలకు చెందిన వారే చేపట్టారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన వారే ఉండడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఈసారైనా అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వాలని సీనియర్ పార్టీ నాయకులు కోరుతున్నట్లు తెలిసిది. మరోపక్క గతంలో డిసిసి అధ్యక్షులుగా పనిచేసిన ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన వారు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రస్తుతం ఉన్న బిసి సామాజిక వర్గానికి చెందిన వారు అధ్యక్ష పదవి తమకే దక్కుతుందన్న ఆశాభావంతో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఖాళీగా ఉన్న డిసిసి పదవి రేసులో ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు అభ్యర్థులు, బిసి సామాజిక వర్గానికి చెందిన ఒకరు, ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన మరొకరు ఉన్నట్లు సమాచారం. ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన వారిలో బండి జకరయ్య గతంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులుగా, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్‌గా పార్టీకి సేవలు అందించారు. ప్రస్తుతం పిసిసి డెలిగేటుగా, ఏఐసిసి మెంబర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయనా డిసిసి పదవి రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. అదే సామాజిక వర్గానికి చెందిన కోటపాటి లక్ష్మయ్య డిసిసి పదవి రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన గతంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా పార్టీకి సేవలందించారు. ప్రస్తుతం ఆయన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఏ చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మరో అభ్యర్థి చీకటి చార్లెస్ డిసిసి పదవి రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. చీకటి చార్లెస్ గతంలో కాంగ్రెస్ పార్టీ సేవా జిల్లా అధ్యక్షులుగా, విజిలెన్స్ కమిటీ సభ్యులుగా పార్టీకి సేవలు అందించారు. ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా ఆయన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇక బీసీ సామాజిక వర్గానికి వస్తే ఆ సామాజిక వర్గానికి చెందిన పోరుమామిళ్ల వాసి గుండ్లకుంట శ్రీరాములు డిసిసి పదవి రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. గుండ్లకుంట శ్రీరాములు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సేవలందిస్తున్నారు. 2019లో కాంగ్రెస్ పార్టీ తరపున కడప పార్లమెంటు స్థానానికి ఎంపీగా పోటీ చేశారు. ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన ఎస్. నజీర్ అహ్మద్ ఎలాగైనా కూడా రెండోసారి డిసిసి పదవి దక్కించుకునే ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన గతంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. మళ్లీ ఇప్పుడు డిసిసి పదవి కోసం పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. డిసిసి పదవి రేసులో ఉన్న ఐదుగురు బండి జకరయ్య, కోటపాటి లక్ష్మయ్య, చీకటి చార్లెస్, గుండ్లకుంట శ్రీరాములు, ఎస్ నజీర్ అహ్మద్ ఎవరి ప్రయత్నాల్లో వారు పావులు కదుపుతున్నట్లు సమాచారం.

అంతా ఆయన చేతుల్లోనే ...

జిల్లా కాంగ్రెస్ పార్టీలో గాని, రాష్ట్రంలో గాని జిల్లాకు చెందిన వారికి ఏ పదవులు రావాలన్నా, ఎవరికి డిసిసి పదవి దక్కాలన్నా అంత ఆయన చేతుల్లోనే ఉంది. ఆయన ఎవరో కాదు గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేసిన, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ః గా వ్యవహరిస్తున్న డాక్టర్ ఎన్ తులసి రెడ్డి. ఈయన అనుకుంటే తమకు పదవులు తప్పక వస్తాయన్న ఆశతో ప్రస్తుతం డిసిసి పదవి రేసులో ఉన్న ఆశావహులు ఎవరి ప్రయత్నాల్లో వారు నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన్ను ప్రసన్నం చేసుకునే పనిలో కూడా వారు ఉన్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఖాళీగా ఉన్న కడప జిల్లా డీసీసీ పదవిని ఇప్పుడే భర్తీ చేయకుండా 2024 ఎన్నికల వరకు తులసిరెడ్డినే ఇన్‌ఛార్జి డిసిసిగా వ్యవహరిస్తారని పార్టీ వర్గాల్లో మరో చర్చ నడుస్తోంది. . డిసిసి పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూద్దాం

ఎంఎస్ఎంఇ డైరెక్టర్‌గా చల్లా వెంకట సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-చెన్నూరు

చిన్న, మధ్యతరహ పరిశ్రమల శాఖ (ఎంఎస్ఎంఇ) రాష్ట్ర డైరెక్టర్‌గా చల్లా వెంకటసుబ్బారెడ్డిని ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన ్మోహన్‌రెడ్డిలో పార్టీ ఆవిర్భావం నుంచి చురుకుగా పని చేస్తూ తన వంతు సేవ చేశారు. గతంలో ఓబుళంపల్లి ఉపసర్పంచ్‌గా విధులు నిర్వహించారు. తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌కు, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించే వరకూ ఉద్యమం: ఎపి జెఎసి

కడప అర్బన్ : గ్రామ, వార్డు సచివాలయ, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఈ ఉద్యమం ఇంతటితో ఆగదని ఎపి జెఎసి అమరావతి ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాజశేఖర్, బాల వెంకటేష్, రామమూర్తి, కార్మిక పరిషత్ నాయకులు పురుషోత్తం, చంద్ర శేఖర్, లచ్చన్న, రఘురాముడు పంచాయతీ డిపార్టుమెంటు నుంచి తిరుపాలయ్య, జెఎసి జిల్లా జనరల్ సెక్రటరీ కృష్ణ కుమార్, కోశాధికారి రోనాల్డ్ , వైస్ చైర్మన్ పురుషోత్తం పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

చెన్నూరు : మండల కేంద్రంలోని సచివాలయం-3లో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గతంలో బలసింగాయనపల్లిలో ఉండేది. ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని చెన్నూరుకు మార్చామని మండల వాసులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు.

ప్రొద్దుటూరు మార్గదర్శిలో సిఐడి సోదాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరులోని మార్గదర్శి కార్యాలయంలో సిఐడి అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి కార్యాలయానికి తాళాలు వేసి తనిఖీలు చేశారు. కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. రాత్రి పొద్దుపోయే వరకూ సోదాలు నిర్వంచారు. ందింది.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

మండలంలోని అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టుల భర్తీ కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఐసిడిఎస్ మండల సూపర్‌వైజర్ కల్పన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని బాబా నగర్‌లో అంగన్వాడీ కార్యకర్త, ఆర్ఎన్‌వై కాలనీ మినీ అంగన్వాడీ కార్యకర్త (ఒసి), నరసరామయ్యగారిపల్లె సహాయకురాలు (ఎస్‌సి), అంగడివీధి ఆయా (ఎస్‌సి) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తకు పది ఉత్తీర్ణత, ఆయా పోస్టులకు ఏడోతరగతి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. మే 3లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 9న ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి గల మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మేల్కొలుపేదీ!

ప్రజా'దృష్టి'

ఇంటర్ ఫలితాల్లో కడప అట్టడుగున నిలిచింది. కొన్నేళ్లుగా అట్టడుగు వరుసలోనే నిలుస్తోంది. సమాజంలో విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యత ఏర్పడింది. విద్యారంగ ప్రాముఖ్యత పట్ల అవగాహన పెరిగినప్పటికీ అదేస్థానంలో నిలుస్తోంది. పదవ తరగతి ఫలితాల్లో ఐదారు స్థానాల్లో నిలుస్తున్న జిల్లా ఇంటర్‌లో అట్టడుగు స్థానానికి పడిపోవడంలోని మతలబేమిటో తెలియడం లేదు. రాష్ట్రంలోని విజయవాడ, గుంటూరు, నెల్లూరు వంటి ప్రాంతాల్లోని కార్పొరేట్ స్కూళ్లకు క్రీమ్ వెళ్లిన నేపథ్యంలో జిల్లా కింది వరుసలో నిలుస్తోందని చెప్పడం సహేతుక సమాధానం కానేరదని గ్రహించాలి. ధనికుల పిల్లలు కార్పొరేట్ కళాశాలలకు వెళ్తే, సామాన్యుల పిల్లల్లో మెరుగైన క్రీమ్ ఉండనే ఉంటుంది. వారినే సానబడితే మెరుగైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. దీనికి సమాధానమే మిటో ఆలోచించాల్సి ఉంది. ఈదిశగా పాలకులు ఎందుకు ఆలోచించడం లేదో తెలియాల్సి ఉంది. 2023-24 అకడమిక్ సంవత్సరంలో జిల్లాలో 35,856 వేల మంది విద్యార్థులు ఇంటర్ పరీ క్షలు రాయగా 46 నుంచి 60 శాతం ఉత్తీర్ణత సాధించడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వానికి పదవ తరగతి ఫలితాల పట్ల ఉన్న శ్రద్ధ ఇంటర్ ఫలితాలపై లేదనడానికి ఫలితాలే నిదర్శమని తెలుస్తోంది. ప్రభుత్వం టెన్త్ ఫలితాలను సీరియస్‌గా తీసుకున్న తరహాలో ఇంటర్ ఫలితాలను తీసుకోవడం లేదని చెప్పవచ్చు. టెన్త్ పరీక్షల సమయానికి డిస్ట్రిక్ట్ కమిటీ రూపకల్పన చేసిన మెటీరియల్ అందించే సమయానికి నాలుగు నుంచి ఆరు సార్లు సబ్జెక్టుల వారీగా ప్రిపరేషన్ చేయిస్తోంది. ఫెయిలైన, మార్కులు తగ్గిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు నిపుణులను బాధ్యులుగా చేస్తోంది. ఇంటర్ విద్యార్థుల విషయంలో ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. విద్యార్థి జీవితంలో కీలకమైన దశలో విద్యా రంగాన్ని గాలికి వదిలేస్తోంది. ఫలితంగా విద్యావంతుల, ధనవంతుల పిల్లలు కార్పొరేట్ కళాశాలలకు పరుగులు తీయడం పరిపాటిగా మారింది. ఇది కార్పొరేట్ కళాశాలల దోపిడీకి దారితీస్తోంది. ఫీజులు పేరుతో లక్షలాది రూపాయలను దోపిడీ చేయడం పరిపాటిగా మారింది. అబూత కల్పనలు, అందమైన కలలు, ఎన్నో ఆశలు పేర్చిన మాయమాటలతో సామాన్యులను బోల్తా కొట్టించడం అనుభవైద్యేకమే. కార్పొరేట్ ప్రపంచంతో పోటీపడలేని పేద విద్యార్థుల మనుగడ కోసం పోరాటంలో కనుమరుగై పోతున్న దుస్థితి దాపురించింది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో నిరుపేద యువత దుర్వ్యసనాల బారినపడి, అసాంఘిక శక్తుల గుప్పిట్లో చిక్కుకుని విలవిలాడుతున్న దృశ్యం ఆవిష్కృతమవుతోంది. ఇటువంటి విద్యార్థులు ఇటు తల్లిదండ్రులకు, అటు సమాజానికి భారంగా మారిన పరిస్థితి కళ్లకు కడుతోంది. ఇటువంటి విష సంస్కృతిని రూపు మాపాల్సిన అవసరం ఉంది. విద్యారంగాన్ని ప్రయివేటీకరణ బారి నుంచి తప్పిస్తే ఇటువంటి విషసంస్కృతిని చరమగీతం పాడినట్లు అవుతుందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ప్రజాదరణ మరువలేనిది : ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : దేశంలో మరెక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్ర ప్రగతి కోసం ప్రజా యజ్ఞాన్ని కొనసాగిస్తున్నారని, అలాంటి నాయకత్వాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో చేపట్టిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాలను విజయవంతయ్యేలా పార్టీ శ్రేణులు చేసిన కృషి ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. స్థానిక రోడ్లు, భవనాల అతిధితృహంలో ఏర్పాటు చేసిన పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు, గృహ హసారథుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 91వేల ఇళ్లను సందర్శించి ఆయా కుటుంబాల క్షేమ సమాచారాన్ని సేకరించామన్నారు. ప్రతి ఇంటికి రెండుమూడు పథకాలు అందాయని తెలిపారు. సమావేశంలో వైసిపి నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి, ఎంపిపి శేఖర్‌యాదవ్, యలవలి శేఖర్‌రెడ్డి, వెల్లల భాస్కర్, కల్లూరి నాగేంద్రారెడ్డి, ద్వార్శల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

చాపాడు : ఐసిడిఎస్ చాపాడు ప్రాజెక్టు కింద మూడు అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఒ సావిత్రమ్మ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బి.మఠం మండలంలోని సోమిరెడ్డిపల్లె-1 సెంటర్‌లో అంగన్వాడీ కార్యకర్త (ఒసి), మద్దిరెడ్డిపల్లి అంగన్వాడీలో-1 హెల్పర్ పోస్టు (ఎస్సీ), చాపాడు మండలంలోని తిప్పిరెడ్డిపల్లి అంగన్వాడీలో ఒక వాల్పర్ (ఒసి) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హులైన వారు మేనెల 5లోగా దరఖాస్తులు కార్యాలయంలో అందజేయాన్నారు.

ఆసక్తికరంగా బండలాగుడు పోటీలు

ఖాజీపేట : మండలంలోని బోసిరెడ్డిపల్లె గ్రామంలో శనివారం పోలేరమ్మ అమ్మవారి తిరుణాల సందర్భంగా బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఆంజనేయ కొట్టాలు సర్పంచు గోపిరెడ్డి పెద్దిరెడ్డి ప్రారం భించారు. గెలు పొందిన ఎడ్ల యజ మానులకు బహు మతులను అందజేశారు. పోలేరమ్మ అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంధు వులతో పండగ వాతావరణం నెలకొంది.

మేమున్నామంటూ ఆర్థిక భరోసా

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల (గోపవరం)లోని డివిసిసి విభాగంలో పనిచేస్తున్న బిపి నరసింహులుకు మేమున్నామంటూ ఆ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది ఆర్థిక భరోసా ఇచ్చారు. నరసింహులుకు పెరాలసిస్ సోకి చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా యర్రగుంట్లలోని నరసింహులు నివాసానికి వెళ్లి కళాశాల అసోసియేట్ డీన్, ప్రిన్సిపల్ డాక్టర్ వి.వైకుంఠరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.రాజేష్‌రెడ్డి, విభాగం హెడ్ డాక్టర్ కె.రాంబాబు రూ.53,500 అందజేసి, పరామర్శించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ వి.వైకుంఠరావు మాట్లాడుతూ బోధన సిబ్బంది రూ.28,050, బోధనేతర సిబ్బంది రూ.22,950, సెక్యూరిటీ సిబ్బంది రూ.2,500 సహాయం అందించారన్నారు. మెరుగైన వైద్య చికిత్స సూచనలు చేశారు. అన్ని రకాల కళాశాల ఆదుకుంటుందని భరోసా కల్పించారు. వీరి వెంట కళాశాల బోధనేతర సిబ్బంది డి.వెంకటరమణ, వై రవితేజ్ బాబు, మైకేల్, వి.చిన్నబులేసు, డి.నవీన్‌కుమార్, బి.శ్రీనివాస్ యాదవ్, జి.గోపాలకృష్ణ ఉన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

పులివెందుల రూరల్ : పులివెందుల పురపాలకలో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని పురపాలక వైస్ చైర్మన్ వైయస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పురపాలక సభ భవనంలో పుర కమిషనర్ వివి నరసింహారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రతి వార్డులో కౌన్సిలర్లు పర్యటించాలన్నారు. పారిశుద్ధ్యంపై కూడా ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. పురపాలక పరిధిలో 20 అంశాలకు సంబంధించి అభివృద్ధి పనులకు కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. నాడు-నేడు ఫేస్ టుకు సంబంధించి 20 స్కూళ్లకు జరుగుతున్న పనులు జూన్‌కు పూర్తయ్యేలా చూస్తామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు కోడి రమణ, కిషోర్, ఖాదర్‌బాషా, విజయ్‌కుమార్ నాయుడు, లక్ష్మీ భార్గవి, మరి కొందరు కౌన్సిలర్లు, పురపాలక అధికారులు ఉన్నారు.

జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో రాణించిన విద్యార్థులు

ఆకేపాటి శ్రియ ప్రతిభ-ఆల్ ఇండియాలో 317 ర్యాంకు

ప్రజాశక్తి - కడప అర్బన్

శ్రియ

హరిధీరజ్‌రెడ్డి

జాతీయ స్థాయిలో ఇటీవల నిర్వహించిన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో నగరానికి చెందిన ఆకేపాటి శ్రియ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా ర్యాంక్ ఓపెన్‌లో 317 సాధించింది. ఈమె ప్రస్తుతం హైదరాబాదులోని మాదాపూర్‌లో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. నగరంలోని ఎరముక్కపల్లె వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, చప్పిడి సుభాషిని ద్వితీయ కుమార్తె. ఈమె తల్లిదండ్రులు ఇరువురు నగరపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. శ్రియ చూపిన ప్రతిభకు నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్ ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, గాంధీనగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్య సుజాతమ్మ అభినందనలు తెలిపారు.

ప్రొద్దుటూరు : జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో ప్రొద్దుటూరుకు చెందిన అట్లా హరిధీరజ్‌రెడ్డి మెరుగైన ఫలితాన్ని సాధించారు. దేశవ్యాప్తంగా సుమారు 9లక్షల మంది ఈ పరీక్షలు రాయగా 2061వ ర్యాంకు సాధించినట్లు హరిధీంజ్‌రెడ్డి తండ్రి నరసింహారెడ్డి తెలిపారు. ప్రాథమిక విద్యాభ్యాసం 4 నుండి 6వ తరగతి వరకు స్థానిక గౌతమ్ ఉన్నత పాఠశాలలో, ఏడు నుండి పదవ తరగతి వరకు గుడివాడ కెకెఆర్ పాఠశాలలో చదివాడని తెలి పారు. అనంతరం ఇంటర్మీడియట్ విజయవాడలో విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడిట్ పరీక్షా ఫలితాల్లో 917 మార్కులు సాధించినట్లు తెలిపారు. హరిధీరజ్‌రెడ్డి తల్లిదండ్రులిరువురూ ఉపా ధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరికి ఇరువురు కుమారులు. పెద్దబ్బాయి కాలికట్‌లో ఎన్ఐటి చదువుతున్నట్లు తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలనేది హరిధీరజ్‌రెడ్డి ఆశయమని నరసింహారెడ్డి తెలిపారు.

'ఫ్యామిలీ ఫిజీషియన్' గొప్ప వరం

ప్రజాశక్తి - కొండాపురం

ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ప్రజలకు గొప్ప వరమని డాక్టర్ సుజాత తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఓబన్నపేట గ్రామ సచివాలయంలో శనివారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక, స్వల్పకాలిక రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం గురించి ఆలోచించాలని వైద్యులు సూచించారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించాలని ఆమె సూచించారు. ఎంపిహెచ్ఇఒ ధనలక్ష్మి, సూపర్వైజర్ రాము, సిహెచ్ఒ లత, ఆరోగ్య కార్యకర్తలు విజయ్‌కుమార్, సంజమ్మ, ఆశ కార్యకర్త అలివేలమ్మ, సుజాత, 104సిబ్బంది రాజు, రాజేష్ పాల్గొన్నారు.

వైసిపికి రోజులు దగ్గరపడ్డాయి : భూపేష్‌రెడ్డి

ఎర్రగుంట్ల : వైసిపికి రోజులు దగ్గరపడ్డాయని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి తెలిపారు. ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధి 6వ వార్డులో శనివారం ఆయన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. ముందుగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశ ధోరణిని వివరించారు. 2019 ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రజలకు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలన్నారు.

మూఢనమ్మకాలను విడనాడాలి

ప్రొద్దుటూరు : ప్రతి అంశాన్ని శాస్త్రీయ పద్ధతిలో ఆలోచించి మూఢనమ్మకాలను విడనాడాలని జెవివి నాయకులు చంద్రశేఖర్‌రావు అన్నారు. స్థానిక మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాలను పారద్రోలాలంటే చదువు ఎంతో అవసరమన్నారు. చదువు మనిషిని ఉన్నతస్థితికి తీసుకెళుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మనదేశం శాస్త్రీయవైఖరిలో బాగా వెనుకబడి ఉందన్నారు. మూఢనమ్మకాలను వదిలేస్తే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అనంతరం మంచి మార్కులు సాధించిన పిల్లలకు ప్రశంశాపత్రాన్ని అందజేశారు.

నీట మునిగిన రైతుల బతుకులు

మరమ్మతులకు నోచని కాలువలు - కొన్నేళ్లుగా ఇదేతంతు - పట్టని అధికారులు

పగిలిన కాలువ గోడ

వరి పంట మధ్యలో పెరిగిన జంబు, పిచ్చిమొక్కలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

అన్నదాత కంటతడి దేశానికి మంచిది కాదంటారు. అది కేవలం చెప్పడానికే పరిమితమైనట్లు ఉంది. కొన్నేళ్లుగా జమ్మలమడుగు మండల పరిధిలోని పొన్నతోట, గూడెం చెరువు, అంబవరం, సున్నపురాళ్లపల్లె గ్రామాల రైతుల బతుకులు (పంటపొలాలు) మైలవరం జలాశయం దక్షిణ కాలువ వల్ల నీట మునిగాయి. ఆ పొలాలు లక్షలు విలువ చేసేవి. అంతకంటే పదిమందికి అన్నం పెట్టే భూములు. అలాంటివి ఎందుకు పనికిరాకుండా నేడు చిత్తడి నేలలుగా మారాయి. ఏడాది పాటు నిరంతరం నీళ్లు పారే ఆక్స్ బౌ సరస్సుల్లాగా ఉండి విపరీతంగా గడ్డి, జంబు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి దర్శనమిస్తున్నాయి. వాటిని తొలగించుకొని పంట సాగు చేద్దామంటే పైనుంచి నీళ్లు వస్తూనే ఉన్నాయి. అలా అని పొలం అమ్ముకుం దామంటే కొనడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దక్షిణ కాలువకు ఎక్కడపడితే అక్కడ నర్సోజి కొట్టాల వద్ద మొదలుకొని ఆర్‌టిపిపి వరకు గతంలో రైతులు నీళ్ల కోసం రంధ్రాలు వేశారు. మరికొన్నిచోట్ల కాలువ గోడలు పగల గొట్టారు. నీరు అధిక వేగంతో రావడంతో అవి మరింత పెద్దవై నీరు భూముల్లో అడ్డంపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. వాటిని సరి చేయడంలో సంబంధిత అధికారులు అలసత్వం వహిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.

మరమ్మతులకు నోచుకోవడం లేదు

మైలవరం జలాశయానికి దక్షిణ కాలువ మరమ్మతులకు నోచుకోవడం లేదని రైతులు చెబుతున్నారు. దక్షిణ కాలువ ద్వారా జలాశయం నుంచి ఆర్‌టిపిపికి నీరు వెళ్లడానికి.. రైతులకు సాగు, తాగునీటికి అవసరమయ్యేది. కాలానుగుణంగా ఆర్‌టిపిపికి ప్రత్యేకంగా పైపులైను నుంచి నీరు పంపడంతో దక్షిణ కాలువ కేవలం రైతుల అవసరాలతోపాటు పెన్నానదిలో భూగర్భ జలం పెంచి వాటి ద్వారా జమ్మలమడుగు, ప్రొద్దుటూరు పెన్నా నది పరివాహక గ్రామాలకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా చూస్తున్నారు. ఇదే సమయంలో రైతుల్లో కొంతమంది భూములు నీటి మునిగి ఇబ్బంది పడుతున్నారు. అధికారులకు తెలిపినా ఫలితం లేనట్లు తెలుస్తోంది.

జీవనాధారం లేకుండా పోయింది

కాలువ నుంచి నిరంతరం నీరు రావడంతో ఉన్న భూమి మొత్తం నీటితో నిండి చిత్తడి భూములుగా మారాయి. చెట్లు, జంబు ఏపుగా పెరిగాయి. మా పక్క రైతులు ఏడాదికి మూడు సార్లు వరి పంట వేస్తున్నారు. మేము ఒక సారి కూడా సాగు చేయలేకపోతున్నాం. జీవ నాధారమైన భూమి లేని వారిగా ఉండాల్సి వస్తోంది.

- గుద్ల రవికుమార్, రైతు, గూడెంచెరువు

మరమ్మతులు చేసి న్యాయం చేయాలి

కాలువకు మరమ్మతులు చేపట్టి న్యాయం చేయాలి. ఎన్నాళ్ళని పంట వేసుకోకుండా ఉండాలి. అధికారులు చర్యలు తీసుకొని నీటిని ఆపేసి మరమ్మతులు చేపడితే మేము మా భూములని తయారు చేసుకుంటాం. లేదంటే నష్టపరిహారమైనా చెల్లించాలి.

- పి.శివనాగేష్, రైతు, గూడెంచెరువు

ఆగస్టులోపు పూర్తి చేస్తాం

మైలవరం రిజర్వాయర్లో 2.955 టిఎంసి నీరు ఉంది. వేసవి నెలలు కావడంతో పెన్నా నదిలో భూగర్భ జలాలను పెంచేందుకు రిజర్వాయర్ నుండి దక్షిణ కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తున్నాం. ప్రస్తుతం కాలువలకు మరవత్తులు చేయించలేం. ఆగస్టులోపు పూర్తిచేసి రైతులకు ఉపశమనం కల్పిస్తాం. కాలువ వెంబడి తిరిగే లస్కర్లతో ఎప్పటికప్పుడు సమాచారం తీసుకొని ముందుకు పోతున్నాం. కొంతమంది రైతులే కాలువకు రంధ్రాలు వేశారు. నాలుగు సార్లు మరమ్మతులు చేయించాను. వాటిని మరమ్మత్తు చేయించేందుకు గత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి అప్రూవల్ కోసం నివేదిక పంపాం. ఆ నివేదిక వచ్చేసరికి ఫైనాన్షియర్ ముగిసింది. మళ్లీ ఈ ఆర్థిక సంవత్సరంలో మరోసారి నివేదికను పంపి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. అదే సమయంలో రైతులు కూడా ఎక్కడపడితే అక్కడ కాలువకు రంధ్రాలు వేయడం మానాలి.

- గౌతమ్‌రెడ్డి, ఎఇఇ, మైలవరం జలాశయం

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

డ్వాక్రా మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

ప్రజాశక్తి - చాపాడు

అర్హతే ప్రామాణికంగా తీసుకుని ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. విశ్వనాథపురం పంచాయతీలో శనివారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. విద్య, వైద్యం, రైతులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. పంట నష్టపరిహారాన్ని రైతులకు సకాలంలో విడుదల చేశామన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ మంచి ఫలితాలను ఇస్తోందన్నారు. గ్రామంలో కొంత కాలంగా డ్వాక్రా మహిళలు యానిమేటర్ నిధులు స్వాహాతో ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించేలా చూస్తామన్నారు. డిఆర్‌డిఎ పీడీ ఆనంద్ నాయక్‌కు సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

జగనన్నే మా భవిష్యత్‌తో 71,168 కుటుంబాల మద్దతు

ఈ నెల 7 నుంచి 29 వరకు పార్టీ ఆదేశాల మేరకు 71,168 కుంటుంబాల మద్దతు పొందామని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరు నియోజకవర్గ పరిధిలో 84.63శాతం లక్ష్యం పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్షుమయ్య, ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, తహశీల్దార్ సుబానీ, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, ఎంఇఒ రవిశంకర్, ఎఒ మ్యాగీ, హౌసింగ్ ఎఇ మహబూబ్ బాషా, పిఆర్ ఎఇ ఈశ్వరయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బరత్నమ్మ, వెలుగు ఎసి లావణ్య, ఎపిఎం వెంకటరమణ, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, జయరామిరెడ్డి, జయసుబ్బారెడ్డి, సర్పంచు నారాయణరెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖాజీపేట : అర్హత కలిగిన ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలన్నదే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని, ఆ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా అన్నారు. పట్టణంలోని సొసైటీ కాలనీ, ఎమ్మెల్యే వీధిలో శనివారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం చేకూర్చిన ఆర్థిక లబ్ధిని వివరించారు. రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలందరూ వైసిపికి మళ్లీ పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉప మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళిమోహన్‌రెడ్డి, కన్వీనర్లు కొంగాని రమణ, గంగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు మెంబర్ నారాయణరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్క్‌లో పిచ్చి మొక్కలు తొలగింపు

జమ్మలమడుగు : పట్టణంలోని ముద్దనూరు రోడ్డు నీళ్ల ట్యాంకుల వద్ద ఉన్న పార్క్‌లో పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు జమ్మలమడుగు నగర పంచాయతీ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి తెలిపారు. పారిశుధ్య కార్మికులచే పిచ్చి మొక్కలు తొలగింపు, విద్యుత్ దీపాల ఏర్పాట్లు తదితర విషయాలపై ఆయన అధి కారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పార్కును ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నా మన్నారు. మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఈ పార్కును ఉపయోగించుకోవాలన్నారు. పార్క్‌ను సుందరంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. పచ్చదనం, పరిశుభ్రంగా ఉంచుకునేలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. పార్కులో ఉన్న జిమ్ సౌకర్యాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులకు ప్రగతి పత్రాల పంపిణీ

చాపాడు : ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం వార్షికోత్సవ వేడుకలు, తల్లిదండ్రుల కమిటీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీపేట పాఠశాలలో ఎంఇఒ రవిశంకర్ విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు. సిద్దారెడ్డిపల్లె పాఠశాలలో స్కూల్ కమిటీ చైర్మన్ ఐశ్వర్య విద్యార్థులకు ప్రగతి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీపేట సర్పంచ్ శ్రీవిద్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరహరిశర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవహర్ మున్సీర్, పాఠశాల కమిటీ చైర్మన్ సుబ్బన్న, సిద్దారెడ్డిపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, మహాలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి కన్వీనర్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

వేంపల్లె : జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డిపై వ్యక్తిగత ఆరోపణలు చేశారని టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డిపై పోలీసు స్టేషన్‌లో శనివారం వైసిపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఇటీవల విలేకరుల సమావేశంలో జడ్‌పిటిసిపై వ్యక్తిగత ఆరోపణలు చేశారని బ్రహ్మయ్య, మణి గోపాల్‌రెడ్డి, ఎంపిటిసిలు భారతి, రహంతుల్లాఖాన్ ఎస్ఐ తిరుపాల్ నాయక్‌కు ఫిర్యాదు చేశారు. అభివృద్ధిపైచర్చించాలే తప్ప వ్యక్తిగత ఆరోపణలు చేయడం తగదన్నారు.

మేడేను జయప్రదం చేయండి

జమ్మలమడుగు : ప్రపంచ కార్మికులారా ఏకంకండి.. పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప అని జమ్మలమడుగు సిఐటియు నాయకులు దాసు పేర్కొన్నారు. శనివారం స్థానిక మాస్టర్ పాయింట్ వద్ద విలేకరుల సమావేశంలో దాసు, ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఆదాము, ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగన్న, శేఖర్ మాట్లాడుతూ పెట్టుబడిదారుల మెడలు వంచి ఎనిమిది గంటల పని విధానం సాధించుకున్న అంతర్జాతీయ కార్మికుల హక్కుల దినోత్సవ మేడేను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివ, ఆటో వర్కర్స్ యూనియన్ నరేంద్ర, రాజు పాల్గొన్నారు.

డార్విన్ సిద్ధాంతం తొలగించడం దుర్మార్గం

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : సిబిఎస్ఇ పాఠ్యాంశాల నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం దుర్మార్గమని పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, పట్టణ అధ్యక్షులు జివి విఘ్నేష్ పేర్కొన్నారు. స్థానిక పిడిఎస్‌యు కార్యాలయంలో శనివారం వారు మాట్లాడుతూ తొలగించిన డార్విన్ సిద్ధాంతాన్ని కొనసాగించాలని, చరిత్ర వక్రీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ఇప్పటికే కర్ణాటక రాష్ట్రంలో భగత్‌సింగ్ పాఠ్యాంశం స్థానాల్లో బ్రిటీష్ క్షమాబిక్ష కోరిన సావర్కర్ పాఠ్యాంశం తీసుకోరావడం చూశామన్నారు. ఇప్పటికే అనేక మంది విద్యావేత్తలు, చరిత్రకారులు 1800 మంది కేంద్రానికి లేఖ రాసినా ప్రభుత్వంలో స్పందన లేదన్నారు. చరిత్ర పాఠాలను తొలగించడం, వక్రీకరించడం అంటే దేశ చారిత్రక మూలాలను విధ్వంసం చేయడమేనన్నారు. ఇలాంటి ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ, ప్రొద్దుటూరు పట్టణ నాయకుడు మహబూబ్ బాషా పాల్గొన్నారు.

నేటి నుంచి సమ్మర్ క్యాంప్

ప్రొద్దుటూరు టౌన్ : పట్టణంలోని నందినీ క్లాత్ మార్కెట్‌లోని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ అంశాలు, మూఢనమ్మకాల మీద అవగాహన కల్పించేందుకు ఆదివారం నుంచి జూన్ 11వరకు ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక పట్టణ కార్యదర్శి కళ్యాణ్‌కృష్ణ , జిల్లా ఆరోగ్య విభాగం కన్వీనర్ డాక్టర్ చక్రధర్ తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : KADAPA
E.P.No. 309 OF 2022
IN O.S.No. 527 OF 2014

Kothamaddi Pitchaiah having died his L.R's Kothamaddi Naga Munnaiah Aadhaar No:3926 8107 4648, Son of Late Kothamaddi Pitchaiah, Hindu, aged about 74 years, residing at Door No. 14/111, Y.V.Street, Kadapa City.
...Petitioner/D.Hr's

Vs

Tangaturi Subhash Chandra Bose, Son of Tangaturi Chinna Subbaiah, Hindu, aged about 55 years, Business, residing at Door No.20/1040, Co-Operative Colony, Kadapa City.
...Respondents/ J.Dr

NOTICE TO RESPODNENT/J.DR UNDER ORDER 21 RULE 22 C.P.C

Whereas the petitioner/D.Hr here in filed the E.P. against you being the J.Dr to realize the E.P. amount by way of attachment and the said E.P. Stand posted on 12-05-2023 for your appearance therefire you being J.Dr here by instructed to appear before the Hon'ble court on 12-05-2023 at 10.30 A.M sharp personally or through an Advocate, failing which the matter willbe decide as Ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT//

S.MD.KHALEEL GHOUSE & P.ABBAS KHAN
Advocates for petitioner/D.Hr.

పౌష్టికాహారం అందివ్వాలి

ప్రజాశక్తి - చాపాడు

సిబ్బందికి సూచనలు చేస్తున్న డిఎంహెచ్ఒ, ఐసిడిఎస్ పీడీ

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నక్కలదిన్నె సచివాలయాన్ని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, ఐసిడిఎస్ పీడీ ఎంఎన్ రాణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ సిబ్బంది, ఎఎన్ఎం దగ్గర ఉండే గర్భిణుల సంఖ్య సమానంగా ఉండాలన్నారు. రికార్డులను తనిఖీ చేశారు. అనీమియా ఉన్నవారికి ఐసిడిఎస్ ద్వారా పౌష్టికాహారం అందివ్వాలన్నారు. తగు సూచనలు చేశారు. మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్, డాక్టర్ కావ్య, ఐసిడిఎస్ సిడిపిఒ సావిత్రి , ఆప్తమాలజిస్ట్ ఖాజా మొహిద్దీన్, సిహెచ్ఒ రాముడు, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, ప్రసాద్, ఆశాలు, అంగన్వాడీ, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో మరో కీలక నిర్ణయం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఇప్పటికే విద్యా వ్యవస్థలో చేపడుతున్న మార్పుల్లో భాగంగా జగనన్న ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని జిల్లా విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ షాహిద్ అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి పాఠ్యపుస్తకాలను ఆన్‌లైన్‌లోకి తెస్తోందన్నారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం 373 పాఠ్యపుస్తకాలను పిడిఎఫ్ రూపంలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తెస్తున్నారని తెలిపారు. తద్వారా ప్రభుత్వం ఇస్తున్న పాఠ్యపుస్తకాలు ఆలస్యమైనా, పుస్తకాలు పోయినా ఆన్‌లైన్‌లో చదువుకునే వీలుంటుందన్నారు. సమావేశంలో విద్యార్థి నాయకులు బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, అబ్దుల్ పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుతాం' హాస్యాస్పదం : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రజలు ఒక వైపు జగనన్నను దించుతామని అంటుంటే.. వైసిపి ప్రభుత్వం మరో వైపు జగనన్నకు చెబుతాం అనే కార్యక్రమాన్ని మే 9 నుండి ప్రారంభించాలని నిర్ణయించడం హాస్యాస్పదమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిట్టుబాటు ధర లభించక, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. పావలా వడ్డీ పథకం, డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ లేక రాష్ట్ర వ్యాప్తంగా రైతులు జగనన్నను దించుతామని అంటున్నారని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. మద్య నిషేధం బదులు మద్యం నిషా పథకంగా అమలు అవుతున్నట్లు చెప్పారు. రాజధానిని అమరావతి నుండి విశాఖపట్నం తరలించవద్దని అమరావతి మహిళలు, రైతులు, రాష్ట్ర ప్రజలు గొంతెత్తి చెబుతుంటే వినిపించుకోని జగన్‌కు చెప్పి ప్రయోజనం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారని విమర్శించారు. జగనన్నకు చెబుతాం అనే కార్యక్రమం ఘోర వైఫల్యం కాక తప్పదని తులసిరెడ్డి పేర్కొన్నారు.

సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

వేంపల్లె : వేసవి సెలవుల్లో ప్రతి విద్యార్థి జాగ్రత్తగా ఉండేందుకు తల్లి దండ్రులు చర్యలు తీసుకోవాలని తాళ్లపల్లె జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యా యుడు దస్తగిరి సూచించారు. మండలంలోని తాళ్లపల్లె, వేంపల్లె, రామిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, ప్రాథమిక పాఠశాలల్లో శనివారం తల్లిదం డ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు కోచింగ్ సెంటర్లలో కంప్యూటర్ విద్యను అభ్యసించాలని కోరారు. ప్రతి రోజూ ఏదో ఒక సమయంలో కొద్దిసేపు పుస్తకాలు చదవాలని కోరారు. విద్యార్థులకు చదువు పట్ల శ్రద్ధ ఉండేలా తల్లి దండ్రులు చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాసేవ అభినందనీయం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఉన్న బస్సు షెల్టర్ వద్ద ప్రతి సంవత్సరం పురపాలక చైర్మన్ వల్లపు వరప్రసాద్ చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఈ ఏడాది కూడా చలువ పందిళ్లు, కూల్ మినరల్ వాటర్ ఏర్పాటు చేశారు. వాటిని శనివారం పురపాలక వైసిపి ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం అభినందనీయమన్నారు. కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా బిఎస్ఎన్ఎల్ సమీపంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి. వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు కోడి రమణ, కిషోర్, కో-ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, రంగ నాయకులు, విజయ్‌కుమార్ నాయుడు, ఖాదర్‌బాషా, లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రస న్న, గుల్జార్, నాయకులు చంద్రమౌళి, సోపాల వీర, రసూల్, ప్రజలు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, KADAPA.
I.P.No. 22/2023

Challa Suresh Babu S/o. Subba Raju, aged about 38 years, Door No.7/990, Mruthanjayakunta, Kadapa Town.
...Petitioner

Vs

1. M.Ramesh S/o. Venkata Swamy, aged about 45 years, Door No.7/760 Mruthanjayakunta, Kadapa Town Cell .8074408724.
2. P.Anji S/o.Prasad, aged about 43 years, door No.7/630 Mruthanjayakunta, Kadapa Town.Cell No.9704736597.
3. K.Hari S/o.Ganganna, aged about 35 years, business, Narayana Reddy Mattam, C.K.Dinne, Kadapa District. Cell 9618131540.
4. R.Pavan S/o.Sreenivasulu, aged about 38years, business, Mruthanjayakunta, Kadapa Town, Cell No.9949633085.
5. V.Sravan S/o.Sreenivasulu , aged about 32 years, business, Mruthanjayakunta, Kadapa Town, Cell No.6305158394.
6. R.Obul Reddy S/o.Malreddy, aged about 45 years, Agriculture, N.G.O. Colony, Kadapa Town.Cell.9398301971.
7. C.Venkatesh S/o.Venkatesh, aged about 33 years, business, Animala, Veerapunayanapalli Mandal, Kadapa District.Cell 9949873565.
8. B.Venkata Lakshumma, W/o.Late Ramaiah, aged about 50 years, N.R.Mattam, C.K.Dinne Mandal, Kadapa District.Cell 9705979584.
9. M.Subbarayudu S/o.Subbarayudu, aged about 45 years, Mruthanjayakunta , Kadapa Town, cell No.95730576695.
10. D.Raju S/o.Pullaiah, aged abut 42 years, S.V.Degree College, Kadapa. Cell 9618281342.
11. N.Obulesu S/o. Ramana, aged about 36years, S.V.Degree College, Kadapa, Cell 8008226131.
12. S.Dora Babu S/o.Ramaiah, aged bout 34 years, Pakkirapalli, Kadapa Town.
13. L.Ranga Swamy S/o.Gangamma, aged about 35 years, S.V.Degree College, Balaji Nagar, Kadapa Town, Cell 9381413941.
14. S.Valli S/o.lmran, aged about 32 years Estate, Kadapa town. Cell: 8328046637.
15. S.Subhan S/o.lmran, aged about 30 years, Estate, Kadapa,Cell: 6300726537.
16. N.Mahesh S/o.Ranga, aged about 40 years, Nehru Nagar, 4/360-1 Kadapa Town. Cell 9963716606.
17. V.Prasad S/o.Praveen aged about 42 years, Pakkirapalli, Kadapa Town.Cell 9182135438.
18. S.Dasthagiri S/o.Chan Basha, aged about 40 years, 5/330-1 Chennur, cell 93473462260.
19. S.Prasad S/o.Sivaiah, aged about 50 years, teacher. 5/530 RR.Street, Kadapa town, Cell 8008129321.
20. V.Mesak S/o.Danial, aged about 40 yearrs, Buddayapalli Chinnachowk, Kadapa Town. Cell 9398902742.
21. L.Vamshi S/o. Vikram aged about 38 years, business 6/330 Balaji Nagar, Kadapa Town, cell 7799054233.
22. V.Ravi S/o.Subbarayudu , aged about 38 years, business, R.T.C. colony, Kadapa Town, cell 8008485179.
23.M.Raja Sekhar S/o. Subbarayudu, aged about 35 years, R.T.C. colony, Kadapa, cell 7981424996.
24. V.Sreedevi W/o.Late Subbaiah, aged about 40 years Nehru Nagar Kadapa Town. Cell 9000129816.
25. S.Maddileti S/o.Sreenivasulu, aged about 40 years, 3/360-2 Yerramukkapalli , Kadapa Town. Cell. 9542629075.
26. S.Vinod S/o.Ravi, aged about 32 yearrs, near R.T.C.bus-stand, Kurnool.Cell 9739101494.
27. S.Raja S/o. Venkata Subbaiah, aged about 38 years, Chalama Reddy palli, Kadapa. Cell 7569607572.
28. T.Radha Krishna S/o. Jaya Ramaiah, aged about 40 years, Mruthanjayakunta, Kadapa Town. Cell 8897929805.
29. S.Nagendra, S/o. Prasad, aged about 41 years, S.V.Degree College, Balaji Nagar, Kadapa. Cell 9885377403.
30.S.Suresh S/o.Sudhakar aged about 33 years, business, Niranjan Nagar, Kadapa Town. 7989029787.
31. V.Raghava S/o.Venkataiah aged about 34 years, 5/331-1, Mruthanjayakunta, Kadapa Town. Cell 7892419093.
32. V.Chinna S/o.Subba Raju aged about 34 years, Pakkirapalli Kadapa Town.Cell 7013356974.
33.S.Thimmappa S/o.Yallaiah, aged about 38 years, Nehru Nagar Kadapa town. Cell 964047403534.
34. S.Chanu S/o.Basha aged about 35 years, Indira Nagar, C.K.dinne Mandal. Kadapa District. Cell 9966221034.
35. Gas Chandraiah, RTC Colony, Kadapa.
...Respondents

GENERAL PUBLIC NOTICE

The above named petitioner/debtor filed the above I.P.No.22/2023 against the respondents to declare him as an insolvent and to discharge him from A schedule liabilities and also for other reliefs. If the respondents or any other persons are having objections, appear before the named Court on 22/6/2023 at about 10-30 A.M. either in person or through your authorized counsel Failing which the matter will be decided as exparte.

K.V.RAMANA REDDY
ADVOCATE,
KADAPA. Mobile No.9885202686.